
ఒంగోలులో ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి, శచీదేవి దంపతులను గజమాలతో సత్కరిస్తున్న వైఎస్సార్‌ సీపీ నాయకులు


చీమకుర్తిలో కేక్‌ కట్‌ చేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్‌ బూచేపల్లి వెంకాయమ్మ, శివప్రసాదరెడ్డి


ఒంగోలులో బాలినేనికి శుభాకాంక్షలు తెలుపుతున్న సంతనూతలపాడు ఎమ్మెల్యే టీజేఆర్‌ సుధాకర్‌బాబు

2023కి ఘన స్వాగతం

- అంబరాన్నంటిన నూతన సంవత్సర సంబరాలు
- ఒంగోలులో వేడుకల్లో పాల్గొన్న బాలినేని, మాగుంట, శిద్దా, కలెక్టర్, జేసీ, మేయర్
- చీమకుర్తిలో వేడుకలు నిర్వహించిన జెడ్పీ చైర్‌పర్సన్‌ బూచేపల్లి వెంకాయమ్మ, శివప్రసాద్‌రెడ్డి, ఎమ్మెల్యే టీజేఆర్
- భారీగా పాల్గొని ప్రముఖులకు శుభాకాంక్షలు తెలిపిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు


బాలినేనికి శుభాకాంక్షలు తెలుపుతున్న శిద్దా


బాలినేని శచీదేవికి శుభాకాంక్షలు తెలుపుతున్న మేయర్‌ గంగాడ సుజాత

ఒంగోలు:

2022 సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ 2023ను స్వాగతిస్తూ ఘనంగా వేడుకలు నిర్వహించారు. శనివారం అర్ధరాత్రి నుంచే సంబరాలు అంబరాన్నంటాయి. ఆదివారం ప్రముఖుల నివాసాలన్నీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అధికారులు, ఉద్యోగులు, అభిమానులతో రద్దీగా మారాయి. కేక్‌ కటింగ్‌లు, సత్కారాలు, శుభాకాంక్షలతో ప్రముఖులు బిజీబిజీగా గడిపారు. ప్రజలు, విద్యార్థులు, యువత అట్టహాసంగా నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నారు. ఒంగోలులో వైఎస్సార్‌ సీపీ రీజినల్‌ కో ఆర్డినేటర్, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి నివాసంలో నిర్వహించిన వేడుకల్లో బాలినేనితో పాటు సతీమణి శచీదేవి పాల్గొని కేక్‌ కట్‌ చేయగా, అధిక సంఖ్యలో నాయకులు పాల్గొని బాలినేని దంపతులను ఘనంగా సన్మానించారు. ఎంపీ మాగుంట శ్రీనివాసుల రెడ్డి స్థానిక తన కార్యాలయంలో కేక్‌ కట్‌ చేశారు. వైఎస్సార్‌ సీపీ నాయకుడు, మాజీ మంత్రి శిద్దా రాఘవరావు తన నివాసంలో కుటుంబ సభ్యులతో కలిసి వేడుకలు నిర్వహించారు. కలెక్టర్‌ దినేష్‌కుమార్, జేసీ అభిషిక్త్‌ కిషోర్, మేయర్‌ గంగాడ సుజాత, తదితర ప్రముఖులు నూతన సంవత్సర వేడుకల్లో పాలుపంచుకున్నారు. ఇంటర్‌ విద్య ఆర్జేడీ వీవీ సుబ్బారావును ప్రభుత్వ కాంట్రాక్టు లెక్చరర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు కుమ్మరికుంట సురేష్, బొప్పరాజు వెంకట కాశీరత్నం, బుజ్జిబాబు తదితరులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక బ్రిలియంట్‌ కంప్యూటర్స్‌లో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. సంస్థ చైర్మన్‌ డాక్టర్‌ షేక్‌ న్యామతుల్లాబాషా, ఎండీ డాక్టర్‌ తాహూరా భారీ కేక్‌ కట్‌ చేశారు.

కరణం బలరాంను సత్కరించిన శిద్దా...

నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకుని చీరాల ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తిని ఆయన నివాసంలో వైఎస్సార్‌ సీపీ నాయకుడు, మాజీ మంత్రి శిద్దా రాఘవరావు ఆదివారం రాత్రి కలిసి దుశ్శాలువాతో సత్కరించారు.

రిటైల్‌ మెడికల్‌ అసోసియేషన్‌ ఆధ్వర్యంలో వేడుకలు...

ఒంగోలు అర్బన్: స్థానిక ఏ–1 కన్వెన్షన్‌ హాలులో రిటైల్‌ మెడికల్‌ అసోసియేషన్‌ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. స్టేట్‌ సదా ఫౌండర్‌ ప్రెసిడెంట్‌ డి.కృష్ణారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అసోసియేషన్‌ అధ్యక్షుడు జిజవెంకారెడ్డి, సెక్రటరీ సుబ్బారావు, ట్రెజరర్‌ ఏడుకొండలు, మధుసూదన్‌రెడ్డి, కొల్లా మధు, శ్రీనివాస్‌ రెడ్డి, సుధీర్, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.


కలెక్టర్‌ దినేష్‌కుమార్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న మేయర్‌ గంగాడ సుజాత


కుటుంబ సభ్యులతో కలిసి వేడుకలు జరుపుకుంటున్న శిద్దా రాఘవరావు, సుధీర్‌బాబు

కొత్తపట్నంలో...

కొత్తపట్నం: స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో పి.సుజాత ఆధ్వర్యంలో కేక్‌ కట్‌ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈవోఆర్డీ ఏ బాలచెన్నయ్య, సీనియర్‌ అసిస్టెంట్‌ సుదర్శన్, జూనియర్‌ అసిస్టెంట్‌ సాయితేజ, మండల స్థాయి సిబ్బంది పాల్గొన్నారు. ఎంపీపీ లంకపోతు అంజిరెడ్డి తన నివాసంలో నాయకులు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, మండల స్థాయి అధికారుల మధ్య కేక్‌ కట్‌ చేశారు. ఎంపీపీని అభిమానులు పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఎంపీడీవో పి.సుజాత, ఈవోఆర్డీ ఏ బాలచెన్నయ్య, మత్స్యకార వెల్ఫేర్‌ అండ్‌ డెవలప్‌మెంట్‌ కార్పొరేషన్‌ డైరెక్టర్‌ వాయల సుమతి, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

చీమకుర్తిలో బూచేపల్లి ఇంట ఘనంగా వేడుకలు...

చీమకుర్తి: చీమకుర్తిలోని జిల్లా పరిషత్‌ చైర్‌పర్సన్‌ బూచేపల్లి వెంకాయమ్మ, మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి నివాసంలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్‌ సీపీ నాయకులు, అభిమానులు, వివిధ శాఖల అధికారులు భారీగా పాల్గొని వారికి పుష్పగుచ్ఛాలు అందజేసి గజమాలలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. చీమకుర్తిలోని బూచేపల్లి నివాసంలో బూచేపల్లి వెంకాయమ్మ, శివప్రసాదరెడ్డిలను ఎమ్మెల్యే టీజేఆర్‌ సుధాకర్‌బాబు పుష్పగుచ్ఛంతో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీపీ యద్దనపూడి శ్రీనివాసరావు, జెడ్పీటీసీ సభ్యుడు వేమా శ్రీనివాసరావు, మున్సిపల్‌ చైర్మన్‌ చల్లా అంకులు, వైఎస్సార్‌ సీపీ పట్టణ కన్వీనర్‌ క్రిష్టిపాటి శేఖరరెడ్డి, మండల మాజీ కన్వీనర్‌ పమిడి వెంకటేశ్వర్లు, పలువురు కౌన్సిలర్లు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు, దర్శి నియోజకవర్గంలోని వైఎస్సార్‌ సీపీ నాయకులు బూచేపల్లి వెంకాయమ్మ, శివప్రసాదరెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. తొలుత బూచేపల్లి వెంకాయమ్మ, శివప్రసాదరెడ్డి, కుటుంబ సభ్యులు మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి సుబ్బారెడ్డి స్మారకం వద్దకు వచ్చి పుష్పగుచ్ఛాలతో ఘనంగా నివాళులర్పించారు. ఏఎంసీ మాజీ చైర్మన్‌ మారం వెంకారెడ్డి నివాసం వద్ద నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి.

సంతనూతలపాడు మండలంలో...

సంతనూతలపాడు మండలంలో వైఎస్సార్‌ సీపీ మండల కన్వీనర్‌ దుంపా చెంచిరెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు దుంపా రమణమ్మ, సొసైటీ ప్రెసిడెంట్‌ దుంపా యలమందారెడ్డి, వైఎస్సార్‌ సీపీ స్థానిక నాయకులు, అధికారులు ఎమ్మెల్యే టీజేఆర్‌ సుధాకర్‌బాబును కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

మల్లవరంలోని ఎమ్మెల్యే టీజేఆర్‌ సుధాకర్‌బాబు నివాసంలో...

మద్దిపాడు: మండలంలోని మల్లవరం గ్రామంలో ఎమ్మెల్యే టీజేఆర్‌ సుధాకర్‌బాబు నివాసం విజయ భవన్‌లో టీజేఆర్‌ చేతుల మీదుగా ఎంపీపీ వాకా అరుణ కోటిరెడ్డి కేక్‌ కట్‌ చేయించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గంలోని నాయకులు పాల్గొని ఎమ్మెల్యేకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

నాగులుప్పలపాడులో...

నాగులుప్పలపాడు: మండలంలోని అన్ని గ్రామాల్లో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. స్థానిక మండల పరిషత్‌ కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో ఎంపీపీ నలమలపు అంజమ్మ కృష్ణారెడ్డి పాల్గొని కార్యకర్తల సమక్షంలో కేక్‌ కట్‌ చేశారు. పలు గ్రామాల సర్పంచ్‌లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఎంపీపీకి శుభాకాంక్షలు తెలిపారు.

యాపిల్, జామ పండ్లతో తయారు చేసిన గజమాలతో జెడ్పీ చైర్‌పర్సన్‌ బూచేపల్లి వెంకాయమ్మ, శివప్రసాదరెడ్డిని సన్మానిస్తున్న అభిమానులు




కలెక్టర్‌ దినేష్‌కుమార్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న జేసీ అభిషిక్త్‌ కిషోర్


కొత్తపట్నం ఎంపీడీవో కార్యాలయంలో కేక్‌ కట్‌ చేస్తున్న ఎంపీడీవో సుజాత


కొత్తపట్నం ఎంపీపీ అంజిరెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న వాయల సుమతి, ప్రజాప్రతినిధులు


బాలినేనికి శుభాకాంక్షలు తెలియజేస్తున్న శిద్దా సుధీర్


శిద్దాకు శుభాకాంక్షలు తెలుపుతున్న వైఎస్సార్‌ సీపీ జిల్లా అధ్యక్షుడు జంకె


చీరాల ఎమ్మెల్యే కరణం బలరాంను సత్కరిస్తున్న శిద్దా రాఘవరావు


ఒంగోలులో లాయర్‌పేట సాయిబాబా ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు


ఒంగోలు జేఎంబీ చర్చిలో ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవులు


నాగులుప్పలపాడులో ఎంపీపీ అంజమ్మకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న నాయకులు


ఇంటర్‌ విద్య ఆర్జేడీకి శుభాకాంక్షలు తెలుపుతున్న కాంట్రాక్టు లెక్చరర్ల సంఘ నాయకులు

ముక్కోటికి ముస్తాబైన వెలుగొండ

- నేడు ముక్కోటి ఏకాదశి ఉత్సవాలు
- ఉత్తర ద్వార దర్శనంలో శ్రీవారిని దర్శించుకోనున్న భక్తులు

కొనకనమిట్ల: జిల్లాలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం వెలుగొండ వెంకటేశ్వరస్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి ఉత్సవాలు జరిపేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. సోమవారం వైకుంఠ ఏకాదశి నాడు పుణ్యక్షేత్రంలోని శ్రీలక్ష్మి అలివేలు మంగా సమేత వెంకటేశ్వరస్వామి ఉత్సవ మూర్తులను ఉత్తర ద్వార దర్శనం చేసుకునేందుకు జిల్లా నలుమూలల నుంచి అధిక సంఖ్యలో భక్తులు రానున్నారు. శాంతి కల్యాణం అనంతరం గ్రామోత్సవం జరుగుతుందని ఆలయ ఈఓ చెన్నకేశవరెడ్డి, కమిటీ చైర్మన్‌ సానికొమ్ము తిరుపతిరెడ్డి తెలిపారు. ముక్కోటి సందర్భంగా పలు సామాజిక కులాల అన్నదాన సత్రాల్లో భక్తులకు అన్నదానం జరుగుతుందని అన్నదాన సత్రాల కమిటీ నిర్వాహకులు తెలిపారు.

ముక్కోటి ఏకాదశి సందర్భంగా నేడు ఉత్తర ద్వార దర్శనం

బేస్తవారిపేట: స్థానిక త్రిలోక పుణ్యక్షేత్రంలోని త్రికూట వెంకటేశ్వరస్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా సోమవారం ఉత్తర ద్వార దర్శనం ఏర్పాటు చేసినట్లు ఆలయ కమిటీ చైర్మన్‌ కర్నాటి గిరీష్‌రెడ్డి తెలిపారు. అభిషేకాలు, అష్టోత్తరపూజ, ఉత్తరద్వార దర్శనం, మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. భక్తులు పాల్గొనాలని కోరారు.


ప్రత్యేక అలంకారంలో సాయిబాబా


వెలుగొండస్వామి ఆలయం

వైకుంఠ ఏకాదశికి ఏర్పాట్లు పూర్తి

మార్కాపురం టౌన్: వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని శ్రీలక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయంలో చెన్నకేశవ స్వామి వారు శ్రీదేవి, భూదేవి సమేతంగా విష్ణువు అలంకారంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు. సోమవారం వేకువజాము నుంచి భక్తులకు దర్శనమివ్వనున్నారు. స్థానిక శ్రీలక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానం, కంభం రోడ్డులోని ప్రసన్న వెంకటేశ్వరస్వామి దేవస్థానం, గుండ్లకమ్మ వద్ద వెలసిన కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ఉత్తర ద్వార దర్శనానికి నిర్వాహకులు ఏర్పాట్లు పూర్తి చేశారు. చెన్నకేశవ స్వామి ఆలయంలో 100 మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు సీఐ భీమానాయక్‌ తెలిపారు. భక్తులకు ఇబ్బంది కలగకుండా క్యూ లైన్‌లు ఏర్పాట్లు చేసినట్లు ఈవో శ్రీనివాసరెడ్డి, చైర్మన్‌ పి.కేశవరావు తెలిపారు.

బాబా ఆలయంలో ప్రత్యేక ఏర్పాట్లు

నెహ్రూ బజారులోని సాయిబాబా ఆలయంలో శనివారం అర్ధరాత్రి నుంచి సాయిబాబా ఆలయంకు భక్తులు బారులు తీరారు. స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. నూతన సంవత్సర క్యాలెండర్‌ను చైర్మన్‌ బాలమురళీకృష్ణ, ఆలయ అధ్యక్ష, కార్యదర్శులు పెరం సత్యనారాయణ, గోపాలుని హరిహరరావు, కృష్ణమోహన్‌ పాల్గొన్నారు. .

శింగరకొండదర్శిని



అద్దంకి: శుభకృత్‌ నామ సంవత్సరం. దక్షిణాయణం పుష్య మాసం భరణి నక్షత్రం దశమి తిథి సందర్భంగా సోమవారం ప్రత్యేక పూజలు చేస్తారని శింగరకొండ దేవస్థాన ఏసీ సుభద్ర ఆదివారం తెలిపారు. ఉదయం 5 గంటలకు సుప్రభాత సేవ, 5.30 గంటలకు బిందె తీర్థం. మధ్యాహ్నం 1.00 గంట నుంచి 1.30 గంట వరకు పంచ హారతుల పూజ నిర్వహిస్తారు. రాత్రి 7 గంటల నుంచి 7.45 గంటల వరకు జరిగే ప్రదోషకాలార్చన అనంతరం ఆలయం మూసివేస్తారు.

క్రికెట్‌ టోర్నమెంట్‌ విజేత.. ఇమ్మడిచెరువు

వెలిగండ్ల: క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయని హుస్సేన్‌పురం ఎంపీటీసీ సభ్యుడు దేవిరెడ్డి వెంకట జనార్దన్‌రెడ్డి అన్నారు. మండలంలోని ఇమ్మడిచెరువులో ఐఎండీ పవర్‌ కింగ్‌ మెగా క్రికెట్‌ టోర్నమెంట్స్‌ ఆదివారంతో ముగిశాయి. ఈ టోర్నమెంట్స్‌లో విన్నర్‌గా ఇమ్మడిచెరువు టీం నిలవగా రన్నర్‌గా వెదుళ్లచెరువు టీం నిలిచింది.

పెంచిన పింఛన్లు పంపిణీ చేసిన జెడ్పీటీసీ


పింఛన్లు పంపిణీ చేస్తున్న వేమా శ్రీనివాసరావు, పమిడి వెంకటేశ్వర్లు

చీమకుర్తి: ముఖ్యమంత్రి వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి చెప్పిన మాట ప్రకారం రూ.2,750 చొప్పున పెంచిన పింఛన్లను జెడ్పీటీసీ సభ్యుడు వేమా శ్రీనివాసరావు, వైఎస్సార్‌ సీపీ మండల మాజీ కన్వీనర్‌ పమిడి వెంకటేశ్వర్లు ఆదివారం పంపిణీ చేశారు. మండలంలోని కూనంనేనివారిపాలెంలో లబ్ధిదారులకు పింఛన్లు అందించారు. గ్రామంలో దాదాపు 400 మందికి ప్రయోజనం కలుగుతుందని వారు తెలిపారు. పెంచిన పింఛన్లతో లబ్ధిదారుల్లో ఆత్మగౌరవం పెరిగిందని, కొడుకులు, కోడళ్లపై అవ్వాతాతలు ఆధారపడకుండా స్వతంత్రంగా జీవించేందుకు భరోసా కలిగిందని తెలిపారు. కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్లు యర్రగుంట్ల వసంతరావు, వేమా యలమంద, వైఎస్సార్‌ సీపీ స్థానిక నాయకులు కొల్లూరి శింగయ్య, యర్రగుంట్ల మోహన్, వేమా ఎలీష్‌బాబు పాల్గొన్నారు.

కోటా సత్యమాంబదేవికి ప్రత్యేక పూజలు

బేస్తవారిపేట: మండలంలోని గొట్లమిండ్ల కోటా సత్యమాంబదేవి, బేస్తవారిపేట, పాపాయిపల్లె గ్రామాల్లోని పోలేరమ్మ ఆలయాల్లో, త్రిలోక పుణ్యక్షేత్రంలోని సాయిబాబా, వెంకటేశ్వరస్వామి ఆలయాల్లో నూతన సంవత్సరం, ఆదివారం సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. కోటా సత్యమాంబదేవి ఆలయంలో అమ్మవారికి అర్చనలు, సహస్రనామ పూజలు, కుంకుమ పూజలు, అఖండహారతి నిర్వహించారు. అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు కొణిదెన విద్యార్థులు


విద్యార్థులను అభినందిస్తున్న పీఈటీ, హెచ్‌ఎం, పీఎంసీ చైర్మన్

బల్లికురవ: రాష్ట్రస్థాయి స్కూల్‌గేమ్స్‌కు కొణిదెన యజ్ఞనారాయణ మెమోరియల్‌ జెడ్పీహెచ్‌ విద్యార్థులు ఎంపికయ్యారు. శనివారం ఉమ్మడి ప్రకాశం జిల్లా స్థాయి శింగరాయకొండ మండలం మూలగుంటపాడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన బాలబాలికలకు అండర్‌–14, 17లో ప్రతిభ కనబరిచినట్లు పాఠశాల పీఈటీ ఉదయభాస్కర్‌ రెడ్డి, హెచ్‌ఎం కేబీ వెంకటేశ్వరరావు ఆదివారం తెలిపారు. అండర్‌–14 వాలీబాల్‌ బాలికల విభాగంలో ఎం. హారిక, బాలుర విభాగంగా టీ. వెంకటేష్‌ జట్టు సభ్యులుగా, అండర్‌–17 బాలుర విభాగంలో ప్రాపబుల్స్‌గా డీ. దిలీప్, డీవీ అశోక్‌కుమార్‌ ఎంపికైయ్యారు. ఈనెల 11 నుంచి వారం రోజుల పాటు ఈ క్రీడాకారులకు కరేడు, నేరేడుపల్లిల్లో శిక్షణతో ఈ నెల 20 నుంచి కర్నూలులో జరిగే పోటీలకు తీసుకెళతామని పీఈటీ వివరించారు. క్రీడాకారులను పీఈటి, హెచ్‌ఎం, పీఎంసీ చైర్మన్‌ పీ. రామాంజనేయులు పాఠశాల స్థలదాతలు, కేవీ సుబ్బారావు, రాధాకృష్ణమూర్తి అభినందించారు.

వేర్వేరు ప్రమాదాల్లో ముగ్గురికి గాయాలు

అద్దంకి రూరల్: వేర్వేరు ప్రమాదాల్లో ముగ్గురికి గాయాలయ్యాయి. చీమకుర్తి నుంచి వైదనకు వెళ్తున్న యువకుడు విగ్నేష్‌ మార్గమధ్యంలోని అద్దంకి నార్కెట్‌పల్లి నామ్‌ రహదారిపై నున్న మండలంలోని చినకొత్తపల్లి వద్దకు రాగానే బైకు అదుపు తప్పిపడటంతో గాయాలయ్యాయి. స్థానికుల సమాచారంతో 108 వాహనంలో అద్దంకి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మరో ప్రమాదంలో సంతమాగులూరు వైపునుంచి ఒంగోలు వెళ్తున్న కారు ఆదివారం నామ్‌ రహదారిపై తున్న మండలంలోని శ్రీనివాసనగర్, చినకొత్తపల్లి గ్రామాల మధ్యలో అదుపుతప్పి బోల్తా కొట్టింది. కారులో ప్రయాణిస్తున్న సంపత్‌కు గాయాలవటంతో 108 వాహనంలో అద్దంకి వైద్యశాలకు తరలించారు.

బస్సు దిగుతూ కిందపడ్డ మహిళ..

ఆదివారం హైదాబాద్‌ నుంచి అద్దంకి వచ్చిన మహిళ కె. సులోచన బస్టాండ్‌లో దిగింది. అక్కడనుంచి వేరే బస్సు ఎక్కేందుకు ఇంకొల్లు బస్టాప్‌కు వెళ్తూ మెట్లమీద కాలు జారి కింద పడింది. కాలుకు తీవ్రగాయం అవటంతో 108 వాహనంలో అద్దంకి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

తైక్వాండో పోటీల్లో క్రీడాకారుల ప్రతిభ

చీరాల రూరల్: రాష్ట్రస్థాయిలో నిర్వహించిన తైక్వాండో పోటీల్లో చీరాల క్రీడాకారులు విశేష ప్రతిభ కనబరచి మూడు రజిత, రెండు కాంస్య పతకాలు సాధించారు. ఈనెల 28 నుంచి 30వ తేదీ వరకు నంద్యాల జిల్లాలోని ఆళ్లగడ్డలో స్కూలు గేమ్స్‌ ఫెడరేషన్‌ ఆఫ్‌ ఆంధ్రప్రదేశ్‌ అంతర్‌ జిల్లాల 66వ అండర్‌–14, 17 బాల, బాలికల పోటీలు నిర్వహించారు. పతకాలు సాధించిన వారిలో పి. స్టీఫెన్‌ జాన్‌పాల్, సీహెచ్‌ జాహ్నవి, పి. మేరిస్టెల్లాలు రజిత పతకాలు సాధించగా ఎన్. ఇందు, ఎ. చంద్రికలు కాంస్య పతకాలు సాధించారు. పతకాలు సాధించిన వీరు కోచ్‌ సలావుద్దీన్‌తో కలసి చీరాల వైఎస్సార్‌ సీపీ ఇన్‌చార్జ్‌ కరణం వెంకటేష్‌ను ఆదివారం స్థానిక ఐఎంఏ హాలులో మర్యాద పూర్వకంగా కలిశారు. దీంతో వెంకటేష్‌ క్రీడాకారులను అభినందించారు. కార్యక్రమంలో మున్సిపల్‌ చైర్మన్‌ జంజనం శ్రీనివాసరావు, కోచ్‌లు వెంకట ప్రసాద్, ప్రశాంత్, క్రీడాకారులు పాల్గొన్నారు.